వేడుకగా రాములోరి కల్యాణం


దోమకొండలోని శివరాంమందిర్ ఆలయంలో..


చిన్నమల్లారెడ్డిలో..

- అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు

సాక్షి, నెట్‌వర్క్: శ్రీరామనవమి సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణం, పంచముఖి హనుమాన్, అశోక్‌నగర్ సీతారామంజనేయ ఆలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ రూరల్ మండలం పోచారం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన సతీమణి పుష్ప, రామారెడ్డిలోని శ్రీరాజరాజేశ్వర, పార్వతీపరమేశ్వరుల ఆలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, మద్నూర్ మండలం సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, నిజాంసాగర్ మండలం మహమ్మద్‌నగర్‌లో జెడ్పీ చైర్ పర్సన్ దఫేదార్ శోభరాజు దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కామారెడ్డిలోని రైల్వే కాలనీ రామాయలంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవునిపల్లిలో నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో గంప గోవర్ధన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి పాల్గొన్నారు. సదాశివనగర్ మండలం కుప్రియాల్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, కామారెడ్డి రూరల్ మండలం అడ్లూర్‌లో కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. తాడ్వాయిలో నిర్వహించిన వేడుకలకు ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 550 మంది భక్తులు కాలినడకన వచ్చారు.


దేవునిపల్లిలో నిర్వహించిన రాములోరి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


కామారెడ్డిలో రాములోరికి పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


అడ్లూర్‌లో మాజీ మంత్రి షబ్బీర్ అలీ..


అడ్లూర్‌లో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి వెంకటరమణారెడ్డి..


శ్రీసిద్ధరామేశ్వరనగర్ గ్రామంలో..


కొల్లూర్ రామాలయంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి..


బీర్కూర్ కోదండ రామాలయంలో..


బాన్సువాడలో శోభాయాత్ర..


ఎల్లారెడ్డి రామాలయంలో..


తాడ్వాయి శబరిమాత ఆశ్రమంలో..


బాన్సువాడలో యాత్రను ప్రారంభిస్తున్న పోచారం భాస్కర్‌రెడ్డి


సదాశివనగర్‌లో సీతారాముల కల్యాణోత్సవం..


కుప్రియాల్‌లో నిర్వహిస్తున్న వేడుకలు..


సదాశివనగర్‌లో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు..


గోపాల్‌పేటలో..


పెద్దకొడప్‌గల్‌లో సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు..


కామారెడ్డిలోని రామాలయంలో..


దోమకొండలో వొడిబియ్యం పోస్తున్న మహిళలు


లింగంపేట రామాలయంలో..

క్లుప్తంగా

కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మాపూర్‌లో గురువారం బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ భూమి పూజ చేశారు. 10 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్, జెడ్పీటీసీ ఉషాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల రాకపోకలకు అంతరాయం



లింగంపేట: కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై లింగంపేట సమీపంలో మర్రి వృక్షాల కొమ్మలు విరిగి రోడ్డుపై పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకొన్న ఎస్సై శంకర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని రోడ్డుపై పడ్డ చెట్ల కొమ్మలను తొలగించారు. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడడంతో సరఫరా నిలిచిపోవడంతో పునరుద్ధరించేందుకు ట్రాన్స్‌కో అధికారులు శ్రమించాల్సి వచ్చింది.

పౌష్టికాహారం తీసుకోవాలి



ఎల్లారెడ్డి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై ఐసీడీఎస్ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని అల్మాజీపూర్ అంగన్‌వాడి కేంద్రంలో గురువారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత, అంగన్‌వాడి టీచర్ మంగ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ పర్యటన

భిక్కనూరు: మండల కేంద్రంతో పాటు కాచాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శుక్రవారం పర్యటిస్తారని ఎంపీపీ జాంగారి గాలిరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి తెలిపారు. కాచాపూర్‌లో రూ. 20 లక్షలతో పంచాయతీ భవనం, పల్లె దవాఖాన, సిమెంట్ రోడ్లను ప్రారంభిస్తారని వెల్లడించారు. అనంతరం భిక్కనూరులో నిర్వహించనున్న పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణంలో పాల్గొంటారని వారు వెల్లడించారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

తాడ్వాయి: మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం సిమెంట్ రోడ్డు, డ్రైనేజి పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

3న మండల సమావేశం

రాజంపేట: మండల సర్వసభ్య సమావేశం 3వ తేదీన ఎంపీపీ లింగాల స్వరూప అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాలకిషన్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

4న నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట: మండల సమావేశం వచ్చే నెల 4న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఘు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన గాడి లక్ష్మి చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ. 2 లక్షల విలువ చేసే ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకుడు త శ్రీనివాస్ తెలిపారు.

ఉత్సవాలకు ఆహ్వానం

దోమకొండ: మండల కేంద్రమైన దోమకొండలో వచ్చే నెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న పెద్దమ్మతల్లి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్న లక్ష్మన్, ప్రతినిధులు సీతారం మధు, సత్యం, కొండ అంజనేయులు, బత్తిని రాములు, కామిండ్ల రాములు, కృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లికి చెందిన రైతు పల్వంచ రత్నయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు సూర్యకాంత్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, రాకేశ్‌రెడ్డి, అనిల్, బల్‌రాం, సురేశ్ రూ. 13,500 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

వరికి తెగులు.. దిగుబడిపై దిగులు

- మందులను పిచికారి చేసి విసిగి పోయిన రైతులు
- రాలి పోతున్న వరి కంకులు

ఎల్లారెడ్డిరూరల్: వరి పంటకు సోకిన తెగులుకు వ్యవసాయశాఖ అధికారులు సూచించిన రసాయన మందులను రైతులు పిచికారి చేస్తున్నా ప్రయోజనం కల్పించడం లేదు. అగ్గి తెగులు, మెడ విరుపు, కంకి నల్లి, పాము పొడ, వేరు కుళ్లు తెగులు సోకడంతో వరి కంకులు రాలి పోతున్నాయి. దీంతో దిగుబడి రావడం ప్రశ్నార్థకంగా మారిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట, గాంధారి, తాడ్వాయి, రామారెడ్డి, సదాశివనగర్ మండలాల పరిధిలో 82,672 ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఐదు రకాల తెగులు సోకడంతో ఏమి చేయాలో అర్థంకాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల మందులు పిచికారి చేసే స్థోమత లేక పంటను వదిలేస్తున్నారు. ప్రభుత్వం రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పంట నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.


వరి పంటకు తెగులు సోకడంతో తాలుగా మారిన కంకులు

పంటను వదిలేశాను



వరికి తెగులు సోకడంతో ఇప్పటికి నాలుగు సార్లు మందులను పిచికారి చేశాను. అయితే తెగులు ఏమాత్రం తగ్గలేదు. ఇక ఖర్చు భరించే శక్తిలేక పంటను పూర్తిగా వదిలేశాను.

– వెంకన్న, రైతు, ఎల్లారెడ్డి

నష్ట పరిహారం ఇవ్వాలి



తెగులు సోకి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. ప్రస్తుతం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆదుకోకపోతే భవిష్యత్తులో పంటలు సాగు చేయడం కష్టమే.

–ప్రకాష్, రైతు, ఎల్లారెడ్డి

అధిక ఎరువులతోనే తెగులు

మోతాదుకు మించి యూరియా వాడకం, వరిలో కలుపు తీయని కారణంగా తెగులు ఎక్కువగా సోకింది. పంటలకు పాము పొడ, అగ్గి తెగులు, మోగి పురుగు, మెడ విరుపు తెగులు సోకింది. వీటి నివారణకు వ్యవసాయశాఖ అధికారులు సూచించిన మందులనే పిచికారి చేయాలి.

– రత్న, ఏడీఏ, ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

నవదుర్గ పెద్దమ్మ ఉత్సవాలు



కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని సరంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నవదుర్గ పెద్దమ్మ దేవి 20వ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ రూప జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: మండల కేంద్రంలో పెద్దమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. భాజభజంత్రీలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి రాములు, సర్పంచ్ తున్కి వేణు, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని బిక్కనూర్‌లో బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ అమ్మ వారికి బోనాలు సమర్పించారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొండగట్టుకు పాదయాత్ర



నిజాంసాగర్: జుక్కల్ మండలంలోని పలు గ్రామాల హనుమాన్ మాలదారులు కొండగట్టు అంజన్న స్వామి ఆలయానికి పాదాయాత్రగా బయలుదేరి వెళ్లారు. 6న నిర్వహించనున్న హనుమాన్ జయంతికి వారు అక్కడికి చేరుకుంటారు.

దోమకొండ: మండల కేంద్రంలోని అంద్యాలపల్లి అంజనేయస్వామి ఆలయం నుంచి పలువురు పాదయాత్రగా కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



మద్నూర్: రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే హన్మంత్‌సింధే సూచించారు. హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులతో ఎమ్మెల్యే చర్చించారు.

అంజన్న మెట్లపూజ

సదాశివనగర్: మండలంలోని భూంపల్లి గ్రామంలో గురువారం ఆంజనేయ స్వామి దీక్షాపరులు మెట్ల పూజ నిర్వహించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

భిక్కనూరు: శ్రీసిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి తాడ్వాయి మండలం దేమే కన్‌కల్‌కు చెందిన వెల్మ నరేందర్‌రెడ్డి రూ. 15 వేలు విరాళం అందజేశారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు

రెంజల్(బోధన్): కందకుర్తిలో నిర్వహించిన కుస్తీపోటీలు రసవత్తరంగా జరిగాయి. శ్రీరామనవమి పండగను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తారు. రెంజల్‌లో పాటు చుట్టుపక్కల మండలాలు, మహారాష్ట్ర నుంచి కుస్తీలు పట్టేందుకు యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చివరి కుస్తీ విజేతకు రూ.15 తులాల వెండి కడియాన్ని స్థానిక సర్పంచ్ ఖలీంబేగ్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రాజ్‌లు అందించారు.

కోటగిరిలో..

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. స్థానిక ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేశారు.

గోవూర్‌లో ..

రుద్రూర్: మోస్రా మండలం గోవూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో గురువారం కుస్తీ పోటీలు ఏర్పాటు చేశారు. తొలి కుస్తీ రూ.50తో ప్రారంభం కాగా ఆఖరు కుస్తీ రూ.2,500తో ముగిసింది. సర్పంచ్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచారంలో..

ఎడపల్లి(బోధన్): పోచారంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. సర్పంచ్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు.


కోటగిరిలో కుస్తీ పడుతున్న మల్లయోధులు

పల్లె ముంగిట్లో కార్పొరేట్ వైద్యం


పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్: పల్లె, బస్తీ దవాఖానాల ద్వారా పల్లె ముంగిట్లోకి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందు తున్నాయని ఉమ్మడి నిజామాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు అన్నారు. గురువారం మండలంలోని మహమ్మద్‌నగర్ లోపల్లె పల్లె దవాఖానా, ఒడ్డెర కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితులు లేకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్నిరకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ దఫేదార్ బాలమణి, సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, డాక్టర్లు రోహిత్, అయెషసిద్ధికా, నాయకులు రాంచెందర్, లక్ష్మినారాయణ, సంగమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.